# రాజన్న సేవలో సినీ నటుడు సత్యం రాజేష్

**వేములవాడ,సెప్టెంబర్13 (మనం న్యూస్):** వేములవాడ శ్రీపార్వతి రాజరాజేశ్వర స్వామివారిని శనివారం సినీ నటుడు సత్యం రాజేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం తర్వాత అర్చకులు వారిని ఆశీర్వదించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.






# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల

ఆదివారం | 14 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 8




# డ్వాక్రా రుణాల మంజూరులో అక్రమాలు

- డబ్బులు వసూలు చేస్తున్న గ్రామ వి.ఎ.ఓలు
- డ్వాక్రా మహిళలకు బ్యాంకులకు మధ్య సంధాన కర్తగా వివోఏలు
- అడిగినంత కమిషన్ ఇవ్వాల్సిందే
- ఇవ్వకుంటే రుణా మంజూరులో జాప్యం
- ఈ విషయాలు నా దృష్టికా రాలేదు
- డ్వాక్రా శాఖ అధికారిని నూక లలిత

4 లో

-జన్నారం, మనంన్యూస్


## WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

**కావలసిన ప్రాంతాలు**

**నల్గొండ జిల్లాలో:** నల్గొండ ఆర్సీ - నార్కెట్ పల్లి, చిట్యాల, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి, శాలి గౌరారం, తిప్పర్తి, కనగల్.
మిర్యాలగూడ ఆర్సీ - వేములపల్లి, దామరచర్ల, అడవి దేవులపల్లి, మాడ్గులపల్లి, నిడమనూరు, త్రిపురారం, అనుముల, తిరుమలగిరి, పెద్ద సూరారం.
దేవరకొండ ఆర్సీ - కొండమల్లేపల్లి, పీఏ పల్లి, గుండ్లపల్లి, చందంపేట, నీరుడు గొమ్ము, చింతపల్లి, గుర్రంపోడు, గుడిపల్లి.
మునుగోడు ఆర్సీ - చండూర్, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ.

**యాదాద్రి భువనగిరి జిల్లా :** ఆత్మకూరు ఆర్సీ, భువనగిరి ఆర్సీ, బీబీనగర్ ఆర్సీ.
అడ్డగూడెం, చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి, రామన్నపేట, సంస్థాన్ నారాయణ్ పూర్, మోత్కూర్, ఆత్మకూర్, గుండ్లపల్లి, రాజాపేట.

**మంచిర్యాల జిల్లాలో :** చెన్నూరు ఆర్సీ - చెన్నూరు, జైపూర్, భీమారం, కోటపల్లి, మందమర్రి, అస్నాద్, పారుపల్లి.
మంచిర్యాల ఆర్సీ- లక్సెట్టిపేట, మంచిర్యాల, నస్పూర్, హాజీపూర్, దండేపల్లి, జన్నారం.
బెల్లంపల్లి ఆర్సీ - కాసిపేట, బెల్లంపల్లి, వేమనపల్లి, నన్నేల, తాండూర్, భీమిని, కన్నేపల్లి.

## విలేకరులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్లు

**93466 31006, 93912 85007**




- మండలంలో భారీ వర్షం
- మత్తడి దూకుతున్న చెరువులు కుంటలు..
- పొంగిపొర్లుతున్న ఎల్లమ్మ వాగు,మోయతుమ్మెద వాగు

# నిండుకుండలా... చెరువులు, కుంటలు

4 లో

-చిగురుమామిడి, మనంన్యూస్

## రహదారి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**గోదావరిఖని, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** రామగుండం నియోజకవర్గం ఎంఆర్ఓ కార్యాలయం నుండి రైల్వే అండర్ బ్రిడ్జి వరకు నిర్మిస్తున్న నూతన రహదారి పనులను శనివారం పరిశీలించిన రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ సందర్భంగా రోడ్ల నాణ్యత, పనుల వేగం, ప్రజలకు కలిగే అసౌకర్యాలపై అధికారులతో సమీక్ష జరిపారు. నిర్దేశించి సమయానికి పనులను పూర్తిచేసి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రహదారి రవాణా సౌలభ్యం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ప్రాంతీయ అభివృద్ధి కోసం ఈ రహదారి ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, హెచ్ కే ఆర్ సిబ్బంది, మున్సిపల్ ఇంజినీర్లు, మున్సిపల్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంలో అరాచక పాలన




- ప్రశ్నిస్తే కేసులు... అడిగితే కూల్చివేతలు...
- చట్టాలు ఎమ్మెల్యేకు చుట్టాలుగా మారాయి
- 21 నెలలుగా అరాచక పాలన సాగిస్తున్న ఎమ్మెల్యే
- కూల్చివేతల పేరుతో చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తూ రాక్షస ఆనందం
- సెప్టెంబర్ 15న బంద్, ఛలో కలెక్టరేట్
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** రామగుండం లో రాక్షస పాలన నడుస్తోందని,రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్నారని, ప్రశ్నిస్తే కేసులు... అడిగితే కూల్చివేతలు చేస్తూ రామగుండం ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తూ రాక్షస అనందం పోందుతున్నారని, రామగుండం నియోజకవర్గంలో చట్టాలు ఎమ్మెల్యేకు చుట్టాలుగా మారాయని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్క్లబ్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకుడు కౌశిక హరితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ 21 నెలలుగా అరాచక పాలన సాగుతుందని, కూల్చివేతల పేరుతో చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. రోడ్డు వెడల్పు పేరుతో జరుగుతున్న కూల్చివేతలు చిరు వ్యాపారుల జీవితాలను నాశనం చేశాయన్నారు. ప్రజలు ప్రశ్నిస్తే కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నరని నేపాల్లో ప్రజలు అరాచక పాలనను భరించలేక ప్రధానిని పదవి నుంచ దింపేశారని, రామగుండంలో పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఒకరు షాపులకు పర్మిషన్ ఇస్తే మరొకరు వచ్చి కూల్చేస్తున్న పరిస్థితి నెలకొన్నదని, దీంతో చిన్న వ్యాపారులు నష్టపోతున్నారని, వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మీరు గోదావరిఖనిని ఏం చేయదలుచుకున్నారు..? అసలు మీ ప్రణాళిక ఏమిటి..? ప్రజలకు బహిరంగంగా వివరించాలని అన్నారు. ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పాలేరులతో మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం, ఎన్టీపిసిలో కుల్చివేసినా దుకాణదారులకు నష్టపరిహారం చెల్లించి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని డిమాండ్ చేసారు. బిఆర్ఎస్ పార్టీ చిరు వ్యాపారులు పట్ల పోరాడుతుందని సోమవారం బంద్తో పాటు ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చందర్ ప్రకటించారు. ఈ విలేఖరుల సమావేశంలోమాజీ కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**గోదావరిఖని, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** కోట్లు విలువచేసే సింగరేణి స్థలాన్ని దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ. ఈ మేరకు శనివారం రామగుండం ఎంఆర్ఓ శ్రీపాద ఈశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. రామగుండం కార్పొరేషన్ పరిధి మార్కండేయ కాలనీలో కోట్లు విలువ చేసే భూమి కబ్జాకు గురైన విషయం అందరికీ తెలిసిందేనని, కానీ ఈ విషయంపై ఎవరూ కూడా స్పందిస్తలేరని, ఆ స్థలం మరో పోచమ్మ మైదానం లాగా కబ్జా అయ్యిందని, గవర్నమెంట్ ఆసుపత్రి రోడ్డు ఆనుకుని ఉన్నా సర్వే నెంబర్ 677 సింగరేణి స్థలాన్ని అప్పటి సింగరేణి అధికారులు, రెవెన్యూ అధికారులు చేతివాటం ప్రదర్శించి దొంగ రిజిస్ట్రేషన్ చేశారని, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు విచారణ జరిపి వాస్తవాలు బయట పెట్టాలని, కోట్లు విలువ చేసే సింగరేణి స్థలాన్ని కాపాడాలని, దొంగ రిజిస్ట్రేషన్స్ చేసుకున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంఆర్ఓకు వినతి పత్రం సమర్పించామని అన్నారు. అనంతరం ఎంఆర్ఓ స్పందిస్తూ సర్వే చేయించి వాస్తవాలు బయటకు తీసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ ముదిరాజ్, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జక్కుల నరహరి, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ మామిడి వీరేశం, అడ్డగుంట మండలం మాజీ ప్రధాన కార్యదర్శి బుంగ మహేష్, ఓబిసి మోర్చా జిల్లా మాజీ కార్యదర్శి అందే రాజ్ కుమార్, బిజెపి నాయకులు తోట రవి తదితరులున్నారు.

# బిఆర్ఎస్ గ్రామాలను ఏనాడు అభివృద్ధి చేయలేదు

- **సీసీరోడ్డు,డ్రైనేజీ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**మంథని, సెప్టెంబర్13 (మనంన్యూస్):** రాష్ట్ర ఐటీ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుల సూచన మేరకు సూరయ్యపల్లిలో ఎస్సీ సబ్ ప్లాన్ రూ.10లక్షల నిధుల నుండి సైడ్ డ్రైనేజీ,సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. సూరయ్యపల్లి గ్రామానికి నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు ఐలి.ప్రసాద్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంతెన సత్యం,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథనిరాకేష్, నాయకులు కర్ణకృష్ణ, ఎరుకలసురేష్ లు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ నిధులను పక్కగారి మళ్లించి మంథని నియోజకవర్గాన్ని గ్రామాలను అభివృద్ధి చేయకుండా చూసిందన్నారు.రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ద్వారా మంథని నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయలు తీసుకురావడం జరిగిందన్నారు.కేవలం అభివృద్ధి అంటేనే శ్రీధర్ బాబుతోనే సాధ్యమన్నారు.ప్రజల అవసరాలకు శ్రీధర్ బాబు మౌలిక సదుపాయాలు యాలు కల్పిస్తున్నారన్నారు.ఈ ప్రాంత అభివృద్ధి కోసం కోసం మంత్రి శ్రీధర్ బాబు,టిపిసిసి శీనుబాబులు నిత్యం సేవలందిస్తున్నారని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రేపాక శ్రీనివాస్,జంజర్ల మల్లేష్, చంద్రువిజయ్,ఎరుకల సురేష్,ఆకుల కిరణ్, భీముని వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆర్ల నాగరాజు,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి ఆరెల్లి. కిరణ్ గౌడ్,బిసి సెల్ మండల అధ్యక్షులు ఐలి. శ్రీనివాస్,నాయకులు ఆర్ల.జ్ఞాని,జంజర్లరాజు,చెరుకుతోట రమేష్,ఆర్ల లింగయ్య, జంజర్ల పెద్ద గట్టయ్య, ఆర్ల కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత యాత్రదానం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- **మంథని డిఎం శ్రావణ్ కుమార్**



**మంథని, సెప్టెంబర్13 (మనంన్యూస్):** టిజిఎస్ ఆర్టీసీ సామాజిక బాధ్యతలో భాగంగా వినూతనమైన సేవ కార్యక్రమాౕ యాత్రదానాన్ని ప్రారంభించిందని, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి యాత్ర దానం అనే మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమం ద్వారా అనాథలు,నిరాశ్రయ వృద్ధులు,దివ్యాంగులు నిరుపేద విద్యార్థులు, ప్రసిద్ధి దేవాలయాలు పర్యాటక ప్రదేశాలు విహారయాత్రకు వెళ్లి అవకాశం పొందుతారని ఆయన తెలిపారు.కాగా మీ పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలు ఇతర సంతోషకరమైన రోజుల్లో ఈ యాత్ర ద్వారా ఇతరులతో ఆనందాన్ని పంచుకోవచ్చన్నారు. సమాజ హితానికి ప్రజాప్రతినిధులు కార్పొరేట్ సంస్థలు ఎన్జీవోలు ఈ యాత్ర దానం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.మీరు అందజేసే ఆ విరాళం ఆధారంగా ఏసి సూపర్ లగ్జరీ ఎక్స్ ప్రెస్ బస్సులు ద్వారా విహారయాత్రను ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ యాత్ర దానం కింద బస్సులో బుకింగ్ కొరకు 9959225923,9948671514 అనే నెంబర్లలో లేదా మంథని డిపోలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## పత్రికా స్వేచ్ఛకు ,సత్యానికి బానిస సంకెళ్ళేనా

**చిగురుమామిడి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** జర్నలిస్టుల స్వేచ్ఛ హక్కులపై ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తుంది. పత్రికా స్వేచ్ఛను హరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుంది. ,ప్రజా సమస్యలపై గలమెత్తిన సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ,తో పాటు విలేకరులపై అక్రమ కేసులు బనాయిస్తూనే ఉంది.ప్రజాస్వామ్యాన్ని కాపాడే పత్రికలపై, కూటమి సర్కార్ చేస్తున్న దాడులు అక్రమ కేసులపై మండలంలోని జర్నలిస్టు సంఘాల బాధ్యులు రాజకీయ పార్టీల నాయకులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు.ఏపీలో పత్రికా స్వేచ్ఛపై దాడి చేసి రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారు .సాక్షి ఎడిటర్ లక్ష్యంగా చేసుకొని కేసు నమోదు చేయడం అన్యాయమణి, పత్రికల్లో వచ్చిన వార్తల్లోఏదైనా తప్పులు ఉంటే వివరణ కోరాలే తప్ప అక్రమ కేసులు పెట్టడం బెదిరించడం సరికాదని అన్నారు.సాక్షి మీడియాను లక్ష్యంగా చేసుకొని ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించడానికి త్రీవంగ ఖండిస్తున్నామని ఇది ముమ్మాటికీ పత్రిక స్వేచ్ఛను హరించడమేనని ప్రభుత్వం ఇప్పటికైనా అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలనీ టి, యూ, డబ్ల్యూ జే-ఐజేయూ,కరీంనగర్ అటాక్ కమిటీ మెంబర్, సీనియర్ జర్నలిస్ట్ జేరిపోతల వెంకటస్వామి, చిగురు మామిడిసీనియర్ జర్నలిస్ట్ పత్యం రమేష్, టి, యూ, డబ్ల్యూ,జే-ఐజేయూ, యూనియన్ చిగురుమామిడి మండల కన్వీనర్, కరీంనగర్,జర్నలిస్ట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, శేషం నరసింహ చార్యులు, శనివారం ఒక ప్రకటనలో కోరారు.



## ఉత్తమ సేవకే మంచి గుర్తింపు

- **అవార్డు గ్రహీతకు మాజీ ఎమ్మెల్యే సన్మానం**

**మంథని, సెప్టెంబర్13 (మనంన్యూస్):** విద్యార్థులకు మంచి విద్యాబోధన అందిస్తూ వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడంలో సేవలు అందించే వారికే మంచి గుర్తింపు లభిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై అవార్డు అందుకున్న మంథనికి చెందిన గీట్ల భరత్రెడ్డిని శనివారం మంథనిలోని ఆయన నివాసంలో కలిసి శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం మంథనికే గర్వకారణమన్నారు. అంకితభావంతో పని చేస్తూ విద్యార్థుల భవిష్యత్కు బంగారు బాటలు వేయాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట నాయకులు తగరం శంకర్ లాల్,ఆరేపల్లి కుమార్,పుప్పాల.తిరుపతి,కాయితీ సమ్మయ్య,జంజర్ల శేఖర్, మబ్బు నాగరాజు,ఆసిఫ్, బడికల శ్రీనివాస్,పోలు కనకరాజు,తదితరులు ఉన్నారు.

## లోక్ అదాలత్ లతో సత్వర న్యాయం

- **జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్**




**సుల్తానాబాద్ సెప్టెంబర్ 13,(మనం న్యూస్):** రాజీ మార్గమే రాజ మార్గం అని,లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు సత్వర న్యాయం అందుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకుని మండల న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు అవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో ఇరు వర్గాల రాజీ కుదుర్చుకుని కేసులను పరిష్కరించుకోవచ్చనీ, తద్వారా ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని అన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల భవిష్యత్తు కోల్పోతారని, వ్యయ్య ప్రయాసలకు గురికాకుండా ఉండేందుకు లోక్ అదాలత్ లలో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సివిల్ కేసులకు సంబంధించిన దాదాపు కేసులు పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాడూరి ఆంజనేయులు, చీకటి సంతోష్ కుమార్, న్యాయవాదులు పడాల శ్రీరాములు, వోడ్నాల రవీందర్, జోగుల రమేష్, అవునూరి సత్యనారాయణ, ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, మల్యాల కరుణాకర్, స్నేహ, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి రెస్క్యూ పోటీల్లో ఆర్జీ-2, ఏపీ ఏ జట్టు విజేత




**యైటింక్లయిన్ కాలనీ, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** ఆర్జీ-2 ఏరియా ఎన్ సి ఓ ఏ క్లబ్ లో శుక్రవారం రాత్రి బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్ వి సూర్య నారాయణ డైరెక్టర్ ఆపరేషన్స్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అశోక్ కుమార్ డిఎంఎస్ సౌత్ సెంట్రల్ జోన్ హాజరై మాట్లాడారు. సింగరేణిలో రెస్క్యూ అంతర్జాతీయ స్థాయిలో పలుమార్లు పోటీలో పాల్గొని బహుమతులు తీసుకొచ్చిన అనుభవం ఉందని. ఇలా రెస్క్యూ పోటీలు నిర్వహించడం వలన మరింత రెస్క్యూ బి గ్రేడర్లు ఆపద సమయంలో ఎలా రక్షించుకోవాలో మరింత పరిమితి చెందుతారని అన్నారు. మొదటిసారిగా సింగరేణిలో మహిళా రెస్క్యూ టీంలు పోటీ పడడం అభినందనీయమని వారిని ప్రత్యేకంగా అభినందించారు. సింగరేణి రెస్క్యూ విభాగంలో రాష్ట్రంలో పలు ప్రమాదాల్లో కూడా రెస్క్యూ మెంబర్స్ పాల్గొని పలువురు ప్రశంసలు పొందారని అన్నారు. సింగరేణిలో యువత కు మంచి భవిష్యత్తు ఉందని యువత నూతన ఉత్తేజంతో రెస్క్యూలో చేరడానికి ఆసక్తి చూపాలని ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. సింగరేణి సేవా సమితి మహిళలు, సింగరేణి కళాకారులు, జేఎన్టీయూ విద్యార్థులు, సింగరేణి పాఠశాల చెందిన విద్యార్థినిలు అలాగే బిట్ బిట్ డాన్స్ అకాడమీ చేసినృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉమేష్ ఏం. సావర్కర్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ రీజియన్-1 సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్, డైరెక్టర్ ప్లానింగ్ ప్రాజెక్ట్స్,క వెంకటేశ్వర్లు,ఎం. తిరుమల్ రావు డైరెక్టర్ ఇ ఎం,ఎన్.నాగేశ్వర్ రావ్ డిఎంఎస్ హెచ్ఆర్2, రాజ్ కుమార్ డిఎంఎస్ ఎలక్ట్రికల్, డా. జార్జ్ జాన్ ఏడిఎంఎస్ (ఓహెచ్) సీతారామయ్య, ప్రెసిడెంట్ ఏఐటియుసి,గడ్డం కృష్ణ ఐఎన్టియుసి, నర్సింహులు జనరల్ సెక్రటరీ సీఎం ఓ ఏ ఐ,రాజ్ కుమార్ ఏఐటియుసి జనరల్ సెక్రటరీ, చింతల శ్రీనివాస్ జిఎం సేఫ్టీ కార్పొరేట్, బి వెంకటయ్య జనరల్ మేనేజర్ ఆర్ జి టు, సుధాకర రావ్ జనరల్ మేనేజర్ ఆర్జీ-3 ఏరియా, క.శ్రీనివాస్ రెడ్డి జిఎం రెస్క్యూ, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఇతర జిఎంలు ముఖ్య అధికారులు,రెస్క్యూ సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఆరేపల్లి చంద్రయ్య మరణం మున్సిపల్ కార్మికులకు తీరని లోటు

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



**పెద్దపల్లి సెప్టెంబర్ 13,(మనం న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో శనివారం మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఆరేపల్లి చంద్రయ్య సంతాప సభ శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుండి పెద్దపల్లి మున్సిపల్ యూనియన్ కు నాయకులుగా ఉంటూ అనేక పోరాటాలు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న వ్యక్తి ఆరెపల్లి చంద్రయ్య అని కొనియాడారు. ఆయన అనారోగ్యంతో మరణించడం వారి కుటుంబానికె కాక మొత్తం మున్సిపల్ కార్మికులకు కూడా తీరని లోటన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎదిరించి ధైర్యంగా నిలబడి మాట్లాడి కార్మికుల హక్కులు, సౌకర్యాలు, సమస్యల పరిష్కారానికి రాజీలేని తత్వంతో పోరాడినటువంటి వ్యక్తి చంద్రయ్య అన్నారు. కార్మికులందరూ ఏ బాధలు లేకుండా సుఖసంతోషాలతో బతకాలని అట్లాంటి వ్యవస్థ కోసం అందరం కలిసికట్టుగా పోరాడాలని పరితపించేవాడన్నారు. చంద్రయ్య ఆశయ సాధనకు మున్సిపల్ కార్మికులందరూ పట్టుదలతో కృషి చేయాలని అందుకు సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ సంతాప సభలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి, పెద్దపల్లి మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బొంకూరి సాగర్, నాయకులు మహంకాళి సురేష్, చింతల మరియ, మధ్యల రాజయ్య, సుద్దాల సతీష్ బొంకురి శంకర్ మల్లారపు కొమరయ్య, బడుగు అంజయ్య, బండి శంకర్, మామిడిపల్లి శ్రీనివాస్, లక్ష్మి, నరసమ్మ, లలిత, సుశీల, పోచమ్మ పాటు పెద్దపల్లి మున్సిపల్ కార్మికులందరూ పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

- **పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్**



**పెద్దపల్లి సెప్టెంబర్ 13,(మనం న్యూస్):** తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫోటో టెక్,ఎడిట్ పాయింట్ వారు సంయుక్తంగా సెప్టెంబర్ 19, 20, 21 తేదీలలో హైదరాబాదులోని ఓం కన్వెన్షన్ హాల్ ,నార్సింగ్ లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పోను విజయవంతం చేయాలని ఫోటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో సుల్తానాబాద్ మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్,జిల్లా కోశాధికారి అల్లం సతీష్ లు మాట్లాడుతూ ఫోటో,వీడియోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఫోటో ట్రేడ్ ఎక్స్పోలు ఉపయోగపడతాయన్నారు.ఈ ట్రేడ్ ఎక్స్పోలో ఫొటోగ్రఫీకి సంబంధించిన నూతన కెమెరాలు, ప్రింటింగ్, ఫోటోగ్రఫీ అనుబంధ రంగాలలో రాబోయే నూతన టెక్నాలజీ ని తెలుసుకోవడానికి ఉపయోగపడతాయన్నారు.జిల్లాలోని ఫోటో, వీడియోగ్రాఫర్లు ఫోటో ట్రేడ్ ఎక్స్ పో కు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షులు పూసాల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి శశి వర్ధన్,కోశాధికారి హరీష్,జిల్లా నాయకులు బీట్ల రమేష్,యెల్ల రాజు,సంపత్,రాజేష్,వినోద్,చింటు,శ్రీనివాస్, సాయి,అశోక్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెకు పిలుపు నిస్తాం




**గోదావరిఖని, సెప్టెంబర్ 13 (మనం న్యూస్:** సింగరేణిలో యాజమాన్యం నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో గుర్తింపు సంఘం ఏఐటియూసి కార్మిక సంఘంతో ఒప్పుకున్న కార్మికుల సమస్యలపై ఇప్పటి వరకు ఏ సర్క్యులర్ జారీ చేయలేదని పేర్కొన్నారు ఏఐటియూసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్. ఈ మేరకు శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియూసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటియూసి గెలిచిన తరువాత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యంకు లేఖ రాయడం జరిగిందని తెలిపారు. దానిపై ఇప్పటి వరకు రెండు సార్లు డైరెక్టర్ పా, సిఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు జరిగాయని అందులో కొన్ని సమస్యల్ని అంగీకరించిన యాజమాన్యం ఇంత వరకు సర్క్యులర్ లు జారీ చేయలేదని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కాలేదని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియూసిపై అనవసరపు విమర్శలు చేస్తూ తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా సర్కారు సంఘం ఐఎన్టీయూసి సమస్యలు పరిష్కారం కాకుండా యాజమాన్యాన్ని, అధికారులను బెదిరిస్తూ అడ్డుకుంటూ ఏఐటియూసిని బద్నాం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా యాజమాన్యంపై ఐఎన్టీయుసూ నాయకులు ఒత్తిడి చేయడం వల్ల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన విమర్శించారు. ముఖ్యంగా సింగరేణిలో కొత్త గనులు రావడం కోసం, స్వంత ఇంటి పథకం అమలు కోసం, మారుపేర్లు విజిలెన్స్ కేసులతో పాటు తదతర సమస్యల పరిష్కారం కోసం ఏఐటియూసి కృషి చేస్తున్నదని, అదేవిధంగా సింగరేణి ఆర్జీ వన్ లో సమస్యల పరిష్కారంకు కృషి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఏఐటియూసి సమ్మెకు పిలుపునిస్తుందని ఏఐటియూసి బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటియూసి నాయకులు గుర్రం ప్రభుదాస్, దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు, బొల్లి శ్రీనివాస్, దోరగండ్ల మల్లయ్య, ఏవిఎస్ ప్రకాశ్, నేరెళ్ళ సదయ్య, సమ్మిరెడ్డి, చెప్యాల మహేందర్ రావు, ఎర్రగొల్ల చేరాలు, ఆర్ రాజేశ్వరరావు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి డార్జిబాల్ ఎంపిక పోటీలు



**యైటింక్లయిన్ కాలనీ, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** రాష్ట్రస్థాయి జూనియర్ డార్జిబాల్ ఎంపిక పోటీలు శుక్రవారం స్థానిక ఏపీజే అబ్దుల్ కలాం స్టేడియంలో స్పందన మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా 8 జిల్లాల నుండి సుమారు 130 మంది బాలబాలికలు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్జీఎ2 స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చిన్నతనం నుండి పిల్లలు ఏదో ఒక క్రీడను ఎంచుకొని శిక్షణ పొందినట్లయితే అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదుగుతారని అలాగే ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. క్రీడలతోపాటు చదువులో కూడా ముందుండాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఎంపిక పోటీలలో రాష్ట్ర నలుమూల నుండి వరంగల్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల్, పెద్దపల్లి, మంచిర్యాల్, హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ డార్జివాల్ ప్లేయర్ అక్షయ్ కుమార్ ను ఘనంగా అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. అలాగే ఉత్తమ పేటీలను కూడా ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి మేమంటోళ్లను అందజేశారు. కార్యక్రమంలో డార్జిపాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడపల్లి అనిల్ కుమార్, టంగుటూరి రాజయ్య,సత్యానారాయణ, నవీన్, భీమేష్, యశ్వంత్, మధు, నరేష్, గౌతమ్, సాయి వర్షిని తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఇందంపల్లీ విద్యార్థి




**జన్నారం, సెప్టెంబర్13( మనం న్యూస్):** జన్నారం మండలం లోని ఇంధనపల్లీ జడ్.పి.ఎస్.ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థి జు.రేవంత్ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాజేందర్ తెలిపారు.ఆదిలాబాద్ లో జరిగిన జోనల్ స్థాయి స్విమ్మింగ్ పోటీలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు వారు తెలిపారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా శ్రీ కృష్ణ జయంతి







**పెద్దపల్లి సెప్టెంబర్ 13,(మనం న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్లో శనివారం వైష్ణవానం శ్రీకృష్ణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ శ్రీ కృష్ణుని ప్రత్యేక పూజలు చేసి టెంకాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రీ ప్రైమరీ, ప్రైమరీ చిన్నారులు కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అందమైన అలంకరణ, సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకుల్ని ఆకట్టుకున్నాయి. వేడుకలలో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహపూర్వకంగా సందడిగా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడి బాల లీలలను ప్రతిబింబిస్తూ వినోదాన్ని పంచారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు చూపరులను అబ్బురపరిచాయి. కార్యక్రమానికి హాజరైన గాయత్రి విద్యాసంస్థల కరెస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి మాట్లాడుతూ శ్రీకృష్ణుడి బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమన్నారు. సత్యం, ధర్మం, ప్రేమ, భక్తి వంటి విలువలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తామన్నారు.పండుగలు మన సంస్కృతిని, సంప్రదాయాలను పిల్లలకు పరిచయం చేస్తాయని, వాటి ద్వారా మానవతా విలువలు పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# జన్నారంలో పనుల జాతర ప్రారంభం

**జన్నారం, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** పనుల జాతరలో భాగంగా జన్నారం మండల కేంద్రం లోని గాంధీ నగర్ పాఠశాల ప్రహరీగోడ పనులను మార్కెట్ కమిటి చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ శనివారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమం అని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ప్రారంభోత్సవంలో నందు నాయక్ గాంధీనగర్ వాసులు పాల్గొన్నారు.



# మహిళల అభ్యున్నతి కోసం కృషి

- **ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్**



**గోదావరిఖని, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** మహిళల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు రామగుండం శాసనసభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ పరిధి 7వ డివిజన్ గంగానగర్ ప్రాంతంలో స్థానిక మహిళలు నిర్వహించిన గాజుల వేడుక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి గాజులు తొడగడం ద్వారా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ... మహిళల ఐక్యత, సాంప్రదాయాల పట్ల ఉన్న నిబద్ధతను అభినందించారు. మహిళల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే గంగానగర్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా మహిళలు మనాలి ఠాకూర్ ను ఘనంగా సన్మానించారు.

# డ్వాక్రా రుణాల మంజూరులో అక్రమాలు

- **డబ్బులు వసూలు చేస్తున్న గ్రామ వి.ఎ.ఓలు**



**జన్నారం,సెప్టెంబర్ 13(మనం న్యూస్):** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం వెలుగు. డ్వాక్రా స్వయం సహాయ సంఘాలకు బ్యాంక్ రుణాలు అందించే వుద్దేశ్యంతో ఈ పథకాన్ని అప్పటి ప్రభుత్వం 2000 సంవత్సరంలో ఈ పథకాన్ని ప్రారంభించింది.మహిళలకు వడ్డీలేని రుణాలు.పావలా వడ్డీకే రుణాలు బ్యాంక్ ల ద్వారా అందించే వుద్దేశ్యంతో ప్రారంభించారు.డ్వాక్రా మహిళలకు బ్యాంకులకు మధ్య సంధాన కర్తగా (వి.ఓ.ఎ) గ్రామ సమాఖ్య సహాయకురాలు వుంటుంది వీరికి ప్రభుత్వం గౌరవ వేతనం ఇస్తుంది.డ్వాక్రా గ్రూపు లకు సంబంధించిన రిజిస్టర్ మెయింటైన్ చేయడం రికార్డులను భద్ర పరచినందుకు ఒక్కో గ్రూప్ తరుపున నెలకు 200 రూపాయల చొప్పున తీసుకోవాలి.కానీ కొంత మంది వి.ఓ.ఎ లు మాత్రం 1 లక్ష రూపాయలకు 1000 రూపాయల చొప్పున 10లక్షలకు 10000 తీ సుకుంటున్నారని కొంత మంది డ్వాక్రా మహిళలు ఆరోపిసున్నారు.ఒక వేళ అడిగినంత కమిషన్ ఇవ్వకుంటే బ్యాంక్ రుణాలు ఎప్పించడం లేదని అంటున్నారు.మండల డ్వాక్రా శాఖ అధికారిని నూక లలితను వివరణ కోరగా వి.ఓ.ఎ డబ్బులు తీసుకుంటున్నారని తన దృష్టికి రాలేదని తాను ఈ మధ్యనే బదిలీ పై జన్నారంకు వచ్చానని ఎవ్వరైనా వి.ఓ.ఎ అదనంగా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకు రావాలని అటువంటి వారిపై చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# అయోధ్య పట్టణాన్ని సందర్శించిన జువ్వాడి



**కోరుట్ల సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** కోరుట్ల పట్టణ శివారులో గల అయోధ్య పట్నం ను శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు స్థానిక మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా అక్కడ నివాసముంటున్న వడ్డెర జాతి కులానికి చెందిన వారు తమ కాలనీలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలు చేసుకోవడానికి స్థలం ఉంది కానీ అక్కడికి వెళ్లడానికి రహదారి లేని విషయాన్ని జువ్వాడి నర్సింగరావు కు విన్నవించారు ఇందుకు సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు మీకు దగ్గరలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలాన్ని దహన సంస్కారాలు నిమిత్తం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమం జువ్వాడి నర్సింగరావు తోపాటు మున్సిపల్ కమిషనర్ రవీందర్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అయోధ్య పట్నానికి చెందిన కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):**అనునిత్యం బీసీల కోసం పోరాడే వ్యక్తి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలను శనివారం బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు జమ్మికుంటలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక డీసీఎంఎస్ కాంప్లెక్స్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ... బీసీల సంక్షేమ సారధి, అహర్నిశలు పోరాడే వ్యక్తి ఆర్ కృష్ణయ్య ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకా మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవున్నీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సలీం, రమేష్, సురేష్, వెంకటేష్, మహేందర్, రాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్



**గోదావరిఖని, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** రామగుండం బి పవర్ హౌస్ గుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీ ధనుర్బాణా రామాంజనేయస్వామిని రామగుండం శాసనసభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ శనివారం దర్శించుకున్నారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, గుట్టపై జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసం, భక్తి భావానికి ప్రతీకగా నిలిచే ఈ పవిత్ర స్థలం అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతత్వంలో ప్రతి దేవాలయ అభివద్ధి పనులు కొనసాగుతాయని అన్నారు.

# రాష్ట్ర రైతాంగానికి యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం



**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ సేద్యానికి రైతులకు యూరియా అందించడంలో క్రేంద ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ విభాగం రాష్ట్ర కార్యదర్శి పింగిళి రాకేష్ ముదిరాజ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిజెపి క్రేంద ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, తెలంగాణ రాష్ట్ర ఎంపీ లు, జిల్లా ఎంపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వైఫల్యం వల్లనే రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వాటా తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నులు పై చిలుకు వుండగా మన రాష్ట్రానికి ఐదు లక్షల టన్నుల మాత్రమే వచ్చాయని క్రేంద ప్రభుత్వం వైఫల్యం కారణంగానే రైతులకు రావాల్సిన యూరియా అందకపోవడంతో రైతులు ఇబ్బంది ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వుందన్న ఒకే ఒక ఉద్దేశ్యంతో బిజెపి ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం పైన కక్ష్య తో రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా క్రేంద ప్రభుత్వం మన రాష్ట్రానికి ఇవ్వాల్సిన వాటా యూరియా రైతులకు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.

# సేవా పక్వాడా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 13, (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సుల్తానాబాద్ రూరల్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన సేవా పక్వాడా జిల్లా కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్, మండల కన్వీనర్ ఉషన అన్వేష్ ల ఆధ్వర్యంలో శనివారం సుల్తానాబాద్ మండల కార్యశాల నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవ పక్వాడ అను నినాదంతో సేవే లక్ష్యంగా వివిధ సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 17న ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో రక్తదాన శిబిరాలు,18న ప్రతి బూత్లో స్వచ్ఛ భారత్,25న అన్ని బూత్ లలో మొక్కలు నాటడం, 2న గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రీ చిత్రాలకు పుష్పాంజలి కార్యక్రమాలు విజయవంతం చేయాలని కర్ర సంజీవ్ రెడ్డి, కందుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కడారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్,కొమ్ము తిరుపతి,రఘుపతి రావు,చాతరాజు రమేష్, ప్రధాన కార్యదర్శులు కొల్లూరి సంతోష్,కోట నాగేశ్వర్,సేవ పక్షం కో కన్వీనర్లు సంతోష్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,నాయకులు మల్కా భాగ్యలక్ష్మి,పెర్క రమేష్, ఎగురం రామస్వామి, వడ్లకొండ మహేష్ గౌడ్, పాసిడ్ల రాజు,శేఖర్ మాస్టర్,శశి వర్ధన్ గౌడ్, నల్లవేల్లి శంకర్,వేణు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


# నిండుకుండల చెరువులు, కుంటలు

మొదటి పేజీ తరువాయి...



చిగురుమామిడి మండలంలోని 17గ్రామాల్లో గురు శుక్రవారాల్లో కురిసిన భారీ వర్షానికి చెరువులు కుంటలు నిండి నిండుకుండలను తలపిస్తున్నాయి.దాదాపు రెండు గంటల పాటు ఏకదాటిగా కుండపోత వర్షం కురవడంతో, సుందరగిరి, గాగిరెడ్డిపల్లి, చిన్న ముల్కనూర్, నవాబ్పేట్, వాగులు వంకలు, కుంటలు, చెరువులు, పొంగిపొర్లుతున్నాయి. ఇందుర్తి నుండి కోహెడ కు వెళ్లే బ్రిడ్జి వద్ద ఎల్లమ్మ వాగు పొంగిపొర్లుతుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఎల్లమ్మ వాగు వద్ద హై లెవెల్ బ్రిడ్జి వెంటనే నిర్మించాలని మంత్రి పొన్న ప్రభాకర్ ను చిగురుమామిడి కోహెడ మండలాల ప్రజలు వేడుకుంటున్నారు. ప్రతి సంవత్సరం వరదలు రావడం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.రేకొండ గ్రామంలో విలాసాగరం అంజయ్య,కొత్తపల్లి అనిల్,బాపు సుధాకర్,కాసర్ల సంపత్,దొనపాటి సమ్మిరెడ్డి వ్యవసాయ పొలాల వద్ద కెనాల్ తెగిపోవడంతో పంటలు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రామంచ గ్రామంలో దర్గా వద్ద పెద్ద ఎత్తున వరద పొంగిపొర్లుతుండడంతో అటుగా వెళ్లే రైతులు ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అక్కడ బ్రిడ్జి నిర్మించాలని గుంటి ఎల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. పలు గ్రామాల్లో వరద ఉధృతికి కొంతమేర పంటలు నష్టపోయినట్లు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉండకపోతే వర్షంతో నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వం అన్ని రకాలుగా రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

# యువకుడి అనుమానాస్పద మృతి



**గంగాధర, సెప్టెంబర్ 13, ( మనం న్యూస్ ):** గంగాధర మండల కేంద్రానికి చెందిన తాళ్ళ కార్తిక్(19) అనుమానాస్పద మృతి చెందినట్లు ఎస్సై బి. వంశీకృష్ణ పేర్కొన్నారు. ఎస్సై వివరాల ప్రకారం తాళ్ళ కార్తిక్ గత కొంత కాలంగా మద్యానికి బానిసై తరచు కుటుంబ సభ్యులతో గొడవ పడుతుంటాడని, గతంలో కూడా ఒకసారి కుటుంబ సభ్యులతో గొడవ పడి డిష్ వైర్ తో ఆత్మహత్యా యత్నం చేయగా కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తీసుకెళ్లి మెరుగైన చికిత్స అందించినట్లు తెలిపారు. శుక్రవారం కార్తీక్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసుకున్న తర్వాత కార్తీక్ అతిగా మద్యం సేవించి కుటుంబ సభ్యులతో గొడవ పెట్టుకుంటూ ఆత్మహత్య చేసుకుని చనిపోతాను అంటూ బెదిరించినట్లు తెలిపారు. రాత్రి అందరు పడుకొని శనివారం ఉదయం నాలుగు గంటలకు లేచి చూసే సరికి కార్తీక్ ఇంట్లోని గదిలో మరణించి ఉన్నాడని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు. దర్యాప్తులో భాగంగా చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ రావు, వైద్య బృందం కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## నూతన టెక్నాలజీ ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన ఎస్ఐ



**ఓదెల సెప్టెంబర్ 13,(మన న్యూస్):** తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫోటో టెక్, ఎడిట్ పాయింట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19, 20, 21 తేదీలలో హైదరాబాదులోని నార్సింగ్ ఓం కన్వెన్షన్ హాల్ లో ఫోటో ట్రేడ్ ఎక్స్పో ప్రదర్శన జరుగుతుంది.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ ఫోటో వీడియోగ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఓదెల మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున ఆలయ ఆవరణలో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్లను పోతపల్లి ఎస్సై దీకొండ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్ మాట్లాడుతూ-ఫోటో ట్రేడ్ ఎక్స్పోలు ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు దోహదపడతాయన్నారు. కొత్త కెమెరాలు, ప్రింటింగ్ టెక్నాలజీ, ఫోటోగ్రఫీ అనుబంధ రంగాలలో వస్తున్న నూతన పరిజ్ఞానాన్ని తెలుసుకోవడానికి ఈ ఎక్స్పో గొప్ప వేదిక అవుతుందన్నారు.జిల్లాలోని ప్రతి ఫోటో, వీడియోగ్రాఫర్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓదెల ఫోటో, వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## పేదోడి కళ సాకారం స్వగ్రామం పై పిఎస్ఆర్ మమకారం

- **పిఎస్ఆర్ చొరవతో 100 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు**
- **ఇళ్ల కేటాయింపు లో నియోజక వర్గంలోనే పాతగూడూరు కు అగ్రస్థానం**
- **ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పై గ్రామస్తుల హర్షం**




**వెల్గటూర్,సెప్టెంబర్13(మనం న్యూస్):** ప్రతి పేదోడి ఇంటి కళను నిజం చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టి ప్రతి నియోజక వర్గానికి ఇళ్లను మంజూరు చేస్తుంది.ఈ పథకం లో భాగంగా రాష్ట్రం లోని ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్లను ప్రభుత్వం కేటాయించగా ధర్మపురి నియోజక వర్గంలోనూ ప్రతి గ్రామానికి ఇందిరమ్మ కమిటీ అధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుంది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపిపి పోనుగోటి శ్రీనివాస రావు స్వగ్రామమైన పాత గూడూరు గ్రామానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం తో 100 ఇళ్లను మంజూరు చేయించి తన స్వగ్రామం పాత గూడూరు గ్రామం పై మమకారం చాటారు. ఒకే సారి ఇంత పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయించడం పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎంపీపీ గా పనిచేసిన కాలంలోను అనంతరం ఎన్నో అభివృద్ధి,సామాజిక సేవలో గ్రామానికి దిక్సూచి గా నిలుస్తున్నారు.

## యూరియా బస్తాల కోసం అన్నదాత హరి గోస...!



- **అన్నదాత గోడు పట్టించుకునేది ఎవరు...?**
- **ఒక్క బస్తా యూరియా కోసం గంటల తరబడి నిరీక్షించాల్సిందే...**



**ఇల్లందకుంట, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రస్తుతం మన రాష్ట్రంలో యూరియా కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యవసాయ సొసైటీల వద్ద యూరియా పంపిణీ చేస్తున్నారనే విషయం తెలిస్తే చాలు తెల్లవార ముందుకే అక్కడికి చేరుకొని క్యూ లైన్ లో నిలబడుతున్నారు. పోనీ వారికి అవసరం ఉన్న మేరకు యూరియా బస్తాలు దొరుకుతాయనుకుంటే వారికి నిరాశే ఎదురవుతుంది. గంటల తరబడి క్యూ లైన్లో నిలబడుతున్న కేవలం సొసైటీ ద్వారా వారు పొందేది ఒక్క యూరియా బస్తా మాత్రమే. అంటే రైతన్న తన పంటకు అవసరమైన యూరియా కోసం ఎంత కష్టపడాల్సి వస్తుందో అర్థం చేసుకోవచ్చు. ఇల్లందకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ఇల్లందకుంట, టేకుర్తి, చిన్నకోమటిపల్లి, వంతడుపుల, గడ్డివానిపల్లి, శ్రీరాములపల్లి గ్రామ రైతులకు శనివారం ఇల్లందకుంట పిఎసిఎస్ కార్యాలయం వద్ద యూరియా పంపిణీ చేస్తున్నారని తెలియగానే తెల్లవారుజాము నుంచే ఆరు గ్రామాల రైతులు కార్యాలయం వద్దకు వచ్చి కొంతసేపు చెప్పులను క్యూలో పెట్టడమే కాకుండా కార్యాలయం సిబ్బంది రాగానే క్యూలో నిలబడడం చూస్తుంటే జాతరను తలపించింది. అంత సమయం వెచ్చించి వచ్చిన రైతన్నకు ఒక్కో రైతుకు ఒక్కో యూరియా బస్తా మాత్రమే ఇవ్వడంతో అన్నదాతలు అసహనం వ్యక్తం చేశారు. క్యూలో నిల్చున్నప్పటికీ కొంతమంది రైతులకు యూరియా బస్తాలు రాకపోవడంతో వారు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇల్లందకుంట పిఎసిఎస్ పరిధిలో శనివారం వచ్చిన యూరియా బస్తాలను గడ్డివానిపల్లి గ్రామానికి 50 బస్తాలు, టేకుర్తి గ్రామానికి 80 బస్తాలు, చిన్నకోమటిపల్లి గ్రామానికి 100 బస్తాలు, వంతడుపుల గ్రామానికి 60 బస్తాలు, శ్రీరాములపల్లె గ్రామానికి 130 బస్తాలు, ఇల్లందకుంట కు 200 బస్తాల యూరియా రైతులకు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు.

## నూతనంగా ఎన్నికైన ఫోటోగ్రాఫర్లను సన్మానించిన మాజీ వైస్ ఎంపీపీ



**ఎలిగేడు సెప్టెంబర్ 13( మనం న్యూస్):** ఇటీవల ఫోటోగ్రాఫర్ల సంఘం సభ్యులు గా నూతనంగా ఎన్నికైన వారిని ఎలిగేడు మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్ సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. మనిషి జీవితంలో చాలా కలలు ఉంటాయని అందులో ఫోటోగ్రాఫర్ల కళ వారి సేవలు చరిత్ర నిలిచేలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల మండల అధ్యక్షులు ముంజంపల్లి శ్రావణ్, ఉపాధ్యక్షుడు ముంజంపల్లి మహేందర్, ప్రధాన కార్యదర్శి వాకిటి సంతోష్ కుమార్, కోశాధికారి శ్రీనివాస్, మల్లేశం, తిరుపతి, రాజశేఖర్, పవన్ శివ ,విజయ్ కుమార్, సాగర్, వెంకటేష్ ,కొమురయ్య, లింగమూర్తి, సతీష్ ,శ్రావణ్, వంశీ ,రాజేష్ ,నవీన్ ,రామకృష్ణ ,అజయ్ ,పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగాలో ఛాంపియన్‌గా నిలవాలి

- **జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ సింగ్**



**కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ఈనెల 14న నల్గొండ జిల్లాలో జరిగే 12వ సీనియర్స్ యోగాసన స్పోర్ట్స్చాంపియన్షిప్లో కరీంనగర్ జిల్లా యోగా క్రీడాకారులు ఛాంపియన్గా నిలవాలని కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. శనివారం స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో జిల్లా జట్టుతో ఫోటో ప్రోగ్రాం సందర్భంగా ఇటీవల జిల్లాకు ఎంపికైన యోగా క్రీడాకారులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు జిల్లా నుండి అత్యధిక క్రీడాకారులు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఇట్టి పోటీలకు వివిధ ఏజ్ కేటగిరీలలో ఎంపికైన వారిలో పురుషుల విభాగంలో కె. నామన్ ఆర్య, సిహెచ్. శ్రీధర్, పి. స్వరూప చారి, ఎల్. కోటేశ్వరరావు మహిళల విభాగంలో పి. లహరిక, టి. లక్ష్మీ తేజ, బి. ప్రవళిక, శ్రీనిధి, బి. నిర్మల, జే. ఆమని, ఆర్. మనీషా, బి. సమత, ఎన్. శైలజ, ఎం. రమాదేవి, పి. సుగుణ ఏ. రమ తదితరులు మరియు కోచ్ మేనేజర్లుగా జి. రామకృష్ణ , పి. మల్లేశ్వరి లు పాల్గొంటున్నారని తెలిపారు. క్రీడాకారుల ఎంపిక పట్ల కరీంనగర్ డి వై ఎస్ ఓ వి. శ్రీనివాస్, జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి , యోగ కోచులు వి. కిష్టయ్య, జి. రామకృష్ణ, పి. మల్లేశ్వరి, ఏ ఆనంద కిషోర్, కెసారం తిరుపతి తదితరులు క్రీడాకారులను అభినందించారు.

## ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్‌లో న్యూట్రిషన్ డే వేడుకలు




**కరీంనగర్, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** నగరం లోని జ్యోతి నగర్ లో గల ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ లో న్యూట్రిషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల పోషక ఆహార వస్త్ర వేశాధారణ తో, అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగ ప్రణవి మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యార్థులకు పోషక ఆహారం చాలా అవసరమని అన్నారు. మరియు పోషక ఆహారం వలన కలిగే లాభలను గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి వివిధ రకాల పోషక ఆహార ఆకృతి వేశాధారణ తో ఆకట్టుకున్నారు.

## మహమ్మద్ ప్రవక్త అందరి వారు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** మహమ్మద్ ప్రవక్త అందరివారని జమాతే ఇస్లామి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్ హింద్ పట్టణ అధ్యక్షులు ఎంఏ మోహిద్ అన్నారు. శనివారం మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా పెద్దపల్లి సివిల్ ఆస్పత్రిలో జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు ఒక నెలపాటు జరగబోయే ప్రవక్త జన్మదినోత్సవ ఉత్సవాలలో భాగమని, ప్రవక్త మహ్మద్ సమస్త మానవజాతికి కరుణగా, ఆయన జీవితం దయ, న్యాయం,సత్యం, మానవతా సేవలతో నిండినదని,సమాజానికి నిజమైన అవసరం ప్రవక్త (స.అ) జీవిత చరిత్ర అన్నారు.ఆయన చూపిన మానవతా మార్గంలో నడవడం,ఆయన బోధనలను అనుసరించడం ద్వారానే సమాజంలో శాంతి, సహనం,పరస్పర గౌరవం నెలకొంటాయని,రాబోవు రోజుల్లో వివిధ సామాజిక, విద్యా సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.విద్యార్థుల కోసం వ్యాసరచన,క్విజ్ పోటీలు,వికలాంగులకు పండ్లు,పేదలకు ఆహారం పంపిణీ, యువతలో అవగాహన కార్యక్రమాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలు చేస్తామన్నారు. ప్రవక్త (స.అ) చూపిన మానవతా మార్గాన్ని ఎంచుకొని యువత జీవితంలో స్థిరపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామీ హిందీ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ అహ్మద్, షోయబ్ ఉల్లఖాన్, సయ్యద్ ముజావుద్దీన్, సయ్యద్ ఇమ్రాన్ సూఫీ, షేక్ అహ్మద్, ఎం ఏ కలీం, ఎం ఏ హాది, మొహమ్మద్ రఫీ, వహీద్, రోఫ్ అజీజ్, రహీం అజీజ్, ఫైజాన్ అన్వర్, ఆరిఫ్ ఉద్దీన్, జమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వాగులో పడి ప్రమాదవశాత్తు యువకుని మృతి




**ధర్మపురి, సెప్టెంబర్ 13 మనం న్యూస్ :** ధర్మపురి పట్టణానికి చెందిన వీర వేణి రాజ్ కుమార్ ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందాడు ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ముదిరాజ్ కాలనీకి చెందిన వీరవేని రాజ్ కుమార్ గత కొంతకాలంగా కమలాపూర్ ఫిల్టర్ బెడ్ లో తాత్కాలిక కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు రోజు లాగే రాత్రి 8 గంటల ప్రాంతంలో ఫిల్టర్ బెడ్ కు బయలుదేరారు మార్గమధ్యలో వాగు దాటే క్రమంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంతో వాగులో పడిపోయాడు నీటి ప్రవాహం అతిగా ఉండడంతో మృతి చెందాడు మృతులు తల్లి వీర వేణి అమృత ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో సింథటిక్ వాకర్ ట్రాక్ నిధుల కోసం ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కు వినతిపత్రం



**జమ్మికుంట, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సింథటిక్ వాకర్ ట్రాక్ 'నిర్మాణానికి నిధులు మంజూరు కోసం శనివారం టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కు వినతిపత్రం అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకన్న తెలిపారు. ప్రతి రోజు ఉదయం-సాయంత్రం అన్ని వర్గాల ప్రజలు, యువతి, యువకులు, మహిళలు, విద్యార్థిని, విద్యార్థులు, పదవి విరమణ పొందినవారు మరియు ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారస్తులు వాకింగ్ ట్రాక్ మీద నడవడానికి ఇబ్బంది పడుతున్నారని, ఈ మైదానంలో నడవడానికి అన్ని వర్గాల ప్రజలకు అనువుగా ఉండటానికి 'సింథటిక్ వాకర్ ట్రాక్' నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించాలని వినతి పత్రంలో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ను కోరినట్లు తెలిపారు.

# మరపురాని ఘనత... వరుసగా ఎనిమిదవ సారి!




**ధర్మపురి సెప్టెంబర్ 13 మనం న్యూస్:** స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ముఖ్య రమేష్ అరుదైన గౌరవం దక్కింది ముత్యపు రమేష్ న కెరీర్లో మరో మైలురాయిగా నిలిచే ఈ ఈ కార్యక్రమాన్ని స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థలో అత్యున్నత గౌరవమైన సీఈఓ క్లబ్ మెంబర్షిప్ ను వరుసగా ఎనిమిదవసారి అందుకోవడం గమనార్థం అనంతరం రమేష్ మాట్లాడుతూ నా జీవితంలో నాకు అందిన గొప్ప గౌరవం. ఈ సత్కారాన్ని అందుకోవడం కోసం న్యూజిలాండ్లోని ఆక్లాండ్ నగరంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సీఈఓ శ్రీ ఆనంద్ రాయ్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం నా జీవితంలో మరపురాని జ్ఞాపకం అని ఈ విజయానికి మూల కారణం నా పాలసీదారులు అని తెలిపారు

# కాచారం గ్రామ సమస్యలపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు గ్రామ పెద్దల వినతి



**మేడిపల్లి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** కాచారం గ్రామ ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు గ్రామంలోని అన్ని కులాల పెద్దమనుషులు, మాజీ సర్పంచులు, నాయకులు కలిసి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిశారు. గ్రామానికి వెన్నెముకలాంటిదైన కొత్త చెరువు ఇప్పటికీ 10 శాతం కూడా నీటి నిల్వ సాధించలేదని, దీంతో గ్రామ వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తరచుగా ఎదురవుతున్న విద్యుత్ అంతరాయాలను దృష్టిలో ఉంచుకుని సబ్స్టేషన్ ఏర్పాటు అవసరమని వివరించారు. అదేవిధంగా, కాచారం-కొండాపూర్ బైపాస్ రహదారి, పాత దారి కాచారం నుంచి వరదకాల్వ బ్రిడ్జి వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర తీవ్రంగా దెబ్బతిన్నందున వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన ఆది శ్రీనివాస్, లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో వరిపంట విస్తీర్ణం ఎక్కువగా ఉన్నప్పటికీ కాలువలు లేవని, ఈ కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రతినిధులు ప్రస్తావించగా, వీలైనంత కాలువల అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే మైలారం మల్లన్న జాతరలో ప్రతి సంవత్సరం గుడి సమీపంలో అన్నదానాలకోసం వంటశాల నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయిస్తానని, అవసరమైన ప్రభుత్వ అనుమతులు కూడా పొందేలా చూస్తానని శ్రీనివాస్ వెల్లడించారు. ఈ భరోసాతో మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, మాజీ సర్పంచులు, కుల పెద్దమనుషులు, గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# బిజెపి పార్టీ నాయకుల సమావేశం



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 13(మనం న్యూస్):** తంగళ్ళపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో సెప్టెంబర్ 17 నాడు ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదినం మరియు తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని ఆరోజు చేసే కార్యక్రమాల గురించి మండలంలోని పార్టీ నాయకులకు కార్యకర్తలకు కార్యాచరణ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి హాజరై పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాలను విజయవంతం చేసే బాధ్యత గ్రామాలలోని కార్యకర్తలపై ఉన్నది అని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి,జిల్లా సోషల్ మీడియా జూకంటి అఖిల్,జిల్లా కోశాధికారి ఆసాని లింగారెడ్డి,తంగళ్ళపల్లి మండల ప్రధాన కార్యదర్శిలు ఇటికల రాజు,కోస్ని వినయ్,ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్,కొడం భవిత,ఇటికల మహేందర్ బూత్ అధ్యక్షులు కర్నె గణేష్,కరెండ్ల రవీందర్ రెడ్డి,బొల్గం భాస్కర్,బక్కశెట్టి రాజేందర్,అమరగొండ రాజు,గోనపెల్లి శ్రీనివాస్,కందుకూరి మహేశ్,సామల బాల మల్లేశం,బోయిని రాజు, శేఖర్,సిరిసిల్ల శ్రీనివాస్,జిందం సంతోష్,మ్యాకల సురేష్,కాళి చరణ్,నాగుల శ్రీనివాస్, ఉమ్మరెడ్డి, అరవింద్ రెడ్డి, బొజ్జ అజయ్,బొజ్జ తిరుపతి,మైలారం మహేష్,తిరుపతి రెడ్డి,పిట్టల దేవరాజు,పిట్టల పరశురాం,కొట్టె రాజిరెడ్డి,రావుతూ శ్రీనివాస్,సాభిర్,గొట్టం సందీప్, శ్రీనివాస్,పాండాచారి,అడిగొప్పుల శంకర్,బరిగాల రాజు,రాములు మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజ భద్రతలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలి

- **చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి తెలిస్తే వెంటనే సమాచారం అందించాలి**
- **రాం నగర్, సీతానగర్, మల్లికార్జున్ నగర్, కృష్ణ, లెనిన్ నగర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం**
- **గోదావరిఖని ఏసిపి మడత రమేష్**



**గోదావరిఖని, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డిసిపి పి కరుణాకర్ ల ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ పర్యవేక్షణలో గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాం నగర్, సీతానగర్, మల్లికార్జున్ నగర్, కృష్ణ, లెనిన్ నగర్, 2ఏ మోరి, ఆర్సిఓఏ క్లబ్ ప్రాంతాలలో 80 మంది పోలీస్ సిబ్బందితో 08 టీంలను ఏర్పాటు చేసి మధ్యాహ్నం సమయంలో ఏకకాలంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను నిర్వహించి ఈ ప్రాంతంలోని ఇండ్లలో సోదాలు చేసి అనుమానాస్పద వ్యక్తులను చెక్ చేయడం జరిగింది. సరిగ్గా పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి జరిమానాను విధించామని, ఏలాంటి ధ్రువపత్రాలు లేని వాహనాలు సిజ్ చేశామన్నారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ... ఇతర రాష్ట్రాల, ప్రాంతాల నుండి వచ్చి కూలి పని చేసేవారు ఎక్కువ మంది మీమీ ప్రాంతంలో నివాసం ఉంటున్నారని అన్నారు. కిరాయికి ఇండ్లు ఇచ్చే వారు వారి పూర్తి వివరాలు, వారి కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ వివరాలు తెలుసుకోవలని అన్నారు. యువత మద్యం, గంజాయిలకు బానిసలుగా మరుతున్నారని, ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. కుటుంబంలో పిల్లలపై తల్లితండ్రులు దృష్టి సారించాలని పిల్లల ప్రవర్తన, స్నేహాలు, కదలికలు వారు ఫోన్ లలో చెడు వీడియోలు చూస్తున్నారా, ఏమైనా ఆన్లైన్ గేమ్స్ ఆడుతున్నారా గమనించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, నియమ నిబంధనలు పాటించాలని, అన్ని ధ్రువీకరణ పత్రాలను ఉంచుకోవాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని, యువత బాధ్యతాయుతంగా వివరిస్తూ మనకెందుకులే అనుకోకుండా సమాజ భద్రతలో తమవంతు బాధ్యతగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని, రామగుండం సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్నామని, కాలనీవాసులందరూ కలిసి తమ తమ ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణకు పోలసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ సిఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్ రావు, ఎస్ఐలు రమేష్, భూమేష్, అనూష, టిజిఎస్పీ ఎస్ఐలు నవీన్, రాజేష్,వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, టిజిఎస్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కొప్పులకు ఆహ్వానం



**ధర్మపురి సెప్టెంబర్ 13 మనం న్యూస్:** దుర్గాదేవి శరన్నవరాత్రి జరిగే ఉత్సవాలకు మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ను నవదుర్గ సేవా సమితి సభ్యులు శనివారం రోజున ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి సభ్యులు మ్యాన పవన్ స్తంభంకాడి మహేష్ డీజే ఎమ్మెస్ అప్పం మల్లేష్ కస్తూరి శరత్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీపూర్ గ్రామంలో సైబర్ మోసాలు మరియు సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**తంగళ్ళపల్లి సెప్టెంబర్13(మనం న్యూస్) :** తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో టీ జీ టీ డబ్ల్యూ ఆర్ డి సి (మహిళ) కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో లక్ష్మీపూర్ గ్రామంలో రెండవ రోజు సైబర్ మోసాలు మరియు సైబర్ భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబర్ క్రైమ్ విభాగం నుండి శ్రీకాంత్ హాజరై గ్రామస్తులకు సైబర్ మోసాల వలల్లో చిక్కుకోకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో,సామాజిక మాధ్యమాల వినియోగంలో తీసుకోవలసిన భద్రతా చర్యల గురించి వివరణ ఇచ్చారు. రోజు రోజుకూ పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు,ఫేక్ కాల్స్ మరియు డిజిటల్ ఛీటింగ్లను గుర్తించి వాటికి స్పందించే విధానం గురించి దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వాణిశ్రీ గారు,కళాశాల అధ్యాపకులు ఎల్. అనుష,ఎం. సంధ్యారాణి,సుమతి మరియు శారీరక విద్యాబోధకులు (పి డి) పాల్గొన్నారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని అభినందించడంతో పాటు, వారు నేర్చుకున్న సమాచారాన్ని ఇతరులతో పంచుకుంటామని తెలియజేశారు.

# సైబర్ క్రైమ్ నేరలపై అవగాహన




**కరీంనగర్ సెప్టెంబర్ 13(మనం ప్రతినిధి):** కరీంనగర్ సైబర్ క్రైమ్ డిఎస్పీ కోత్వాల్ రమేష్ ఆదేశాల ప్రకారం శనివారం కరీంనగర్ బస్టాండ్లో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ప్రజలకు సైబర్ నేరాల నుండి రక్షణ కోసం ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆధార్ కార్డు మోసాలు, మాలిషియస్ ఫైల్ స్కామ్స్, సిమ్ కార్డ్ దుర్వినియోగం, బ్యాంక్ ఖాతా సమాచార దుర్వినియోగం, ఫిషింగ్ లింక్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, సోషల్ మీడియా ఫ్రాడ్స్, పార్ట్ టైమ్ జాబ్స్ ఫ్రాడ్స్ వంటి సైబర్ నేరాలపై వివరంగా తెలియజేశారు. ప్రయాణికులు ఈ వినూత్న కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేసి, సైబర్ అవగాహన కోసం ఇచ్చిన విలువైన సూచనలను అభినందించారు. సైబర్ క్రైమ్ మోసాలకు గురైతే వెంటనే 1930 కు కాల్ చేయాలని లేదంటే cybercrime.gov.in website లో కూడా నమోదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ సిబ్బంది రవి భాష వాసి అక్రమ్ తో పటు ఆర్టీసీ సిబ్బంది పోలీస్ సిబ్బంది కూడా సహకరించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్స అవగాహన




- **ప్రథమ చికిత్స జ్ఞానం ప్రతి ఇంటికి కావలసిన ఔషధం**
- **లయన్స్ డా.శరణ్య యాదవ్**

**రామగిరి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):**లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీ లో ఫస్ట్ ఎయిడ్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమంను ప్రకృతి వైద్య నిపుణురాలు, లయన్ డాక్టర్ శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు, మహిళలకు ప్రాథమిక ప్రథమ చికిత్స పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ రక్తస్రావం, కాలిన గాయాలు, ఎముకలు విరిగిన సందర్భాల్లో తక్షణం తీసుకోవలసిన చర్యలు, సీపీఆర్ పద్ధతి, మరియు అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవల వినియోగంపై వివరించారు. ప్రథమ చికిత్స ప్రతి ఒక్కరికి తెలిసి ఉండటం అత్యవసరం. అది కొన్ని సమయాల్లో పెద్ద ప్రమాదాన్ని నివారించగలదు అలాగే విద్యార్థులు చిన్న వయస్సులోనే ఫస్ట్ ఎయిడ్ నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడతారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో పలు అభివృద్ధి పనులకు పాలకవర్గం ఆమోదం



**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ శనివారం పత్తి మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న- సదానందం అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. జూన్, జూలై, ఆగష్టు నెలల ఆదాయ వ్యయముల సమీక్షించిన అనంతరం కాటన్ మార్కెట్ యార్డు, పాత మార్కెట్ యార్డులో రైతులకు సరుకుల రేట్లను తెలియజేసే డిజిటల్ బోర్డులు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కాటన్ మార్కెట్ యార్డు ప్రహరి గోడకు అవసరమైన మేరకు మరమత్తులు, కలర్స్ వేయించుటకు ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపించాలని నిర్ణయించారు. కాటన్ మార్కెట్ యార్డులోని రెండు టాయిలెట్స్ బ్లాకులకు అవసరమైన మేరకు మరమత్తులు చేయుటకు ప్రతిపాదనలు పంపించాలని నిర్ణయించారు. కాటన్ మార్కెట్ యార్డులోని సి.సి ఫ్లోరింగ్ మధ్యలో తారు పోయించుటకు ప్రతిపాదనలు పంపించుట, పాత మార్కెట్ యార్డు ప్రహరి గోడకు అవసరమైన మేరకు మరమత్తులు, కలర్స్ వేయించుటకు ప్రతిపాదనలు పంపించేందుకు పాలకవర్గం సభ్యులందరి కలిసి ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు చైర్పర్సన్ స్వప్న సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, సభ్యులు శ్రీపతి రెడ్డి, సతీష్, సునీల్, రాజేశ్వర రావు, శ్రీనివాస్, సదానందం, సురేష్, దీక్షిత్, శ్రీనివాస్ రెడ్డి, రషీద్ పాషా, తిరుపతి, శ్యామ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోని ప్రైవేట్ పాఠశాలలు



**చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు**

**రామగిరి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** రామగిరి మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండో శనివారం పాఠశాలలు మూసివేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా యాజమాన్యాలు తమ ఇష్టానుసారం బోధన కొనసాగిస్తున్నాయి. అధికారులు మాత్రం పట్టించుకోకుండా నిమ్మకునీరు పోసినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలలు అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ, కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం లేదని తల్లిదండ్రులు ఆరోపించారు. క్రీడా ప్రాంగణం, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు సరిగా లేకపోయినా అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజులో రాయితీ ఇవ్వాల్సి ఉన్నా, వాటిని కూడా నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు ప్రశ్నిస్తే, మీ పిల్లల భవిష్యత్ మా చేతిలో ఉంది, మిమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తాం అంటూ బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో, రామగిరి మండలంలోని ప్రైవేట్ పాఠశాలల ఆగడాలను నిరోధించకపోతే రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్కి ఫిర్యాదు చేస్తామని బీజేపీ జిల్లా ఎంపిటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు, పార్టీ నాయకుడు మొలుమూరు శ్రీనివాస్ హెచ్చరించారు. ఆయనతో పాటు బీజేపీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, సీనియర్ నాయకుడు మెరుగు శ్రీకాంత్ కూడా ప్రైవేట్ పాఠశాలల అవినీతి, నిర్లక్ష్యం పై ఆందోళన వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న న్యాత నవీన్

**వేములవాడ,సెప్టెంబర్13 (మనం న్యూస్):**తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు ఇందిరా భవన్లో యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వేములవాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ పాల్గొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను ఛిబ్, టిపిసిసి అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రవణ్ రావు, రాష్ట్ర కో-ఇంచార్జ్ కే.ఆర్. భవ్య, రోష్ని కుశాల్ జైస్వాల్ తదితర జాతీయ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మోడీ సర్కార్ ఈసీ కుమ్మక్కై దేశ ప్రజల ఓటు హక్కును హరిస్తోందని, రాహుల్ గాంధీ ఆధారాలతో బయటపెట్టిన ఓటు చోరి అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ అధికార్ యాత్ర చేపట్టాలని నిర్ణయించారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ గిజ్జీజి ఇజ్జి యాప్ వాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు 20% సీట్ల కేటాయింపు ఉండేలా తమ జిల్లాల్లో పార్టీ పెద్దలకు విన్నవించుకోవాలని తెలియజేశారు. అనంతరం బీజేపీ నాయకులారా దేశ ప్రజల ఓట్లను దొంగిలించడం ఆపండి అంటూ బ్రోచర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కమిటీతో పాటు జిల్లా, నియోజకవర్గ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## మోడీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కరీంనగర్ సెప్టెంబర్ 13(మనం ప్రతినిధి):** మోడీ రవీందర్ బిజెపి పార్టీ రామడుగు మండల అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీ ల తండ్రి మోడీ రామయ్య నాలుగు రోజుల క్రితం పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకే రవిశంకర్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రఘాడ సానుభూతి తెలిపారు.వీరితో పాటుగా టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బక్కషెట్టి శ్రీనివాస్ , టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖాసిం షరీఫ్ , తదగొండ అజయ్, తడగొండ రాజు తదిరులు పాల్గొన్నారు.

## చొక్కారావు విగ్రహ ఏర్పాటుకు సిపిఐ కృషి

- **సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**



**కరీంనగర్ సెప్టెంబర్ 13(మనం ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే చామనపల్లి చొక్కారావు విగ్రహాన్ని ఆయన స్వగ్రామంలో ఏర్పాటు చేయుటకు సిపిఐ జిల్లా సమితి వైపున కృషి చేస్తామని,నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన చొక్కా రావు ఆశయాలను,లక్ష్యాలను నెరవేర్చడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా శనివారం కరీంనగర్ రూరల్ మండలం పరిధిలోని చామనపల్లి గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిపిఐ జెండాను ఆవిష్కరించి చొక్కా రావు చిత్రపటానికి పంజాల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు బుర్ర రాజమల్లుని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న వచ్చింది కానీ తెలంగాణ ప్రాంతానికి హైదారాబాద్ స్టేట్ కు రాలేదని, నిజాం నవాబుల పరిపాలనలో హైదారాబాద్ స్టేట్ ఉండేదని, ఈ ప్రాంతంలో నిజాం నవాబులు,రజాకారులు, దేశ్ ముఖ్ల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోయి వెట్టిచాకిరి, బానిసత్వంలో మగ్గుతున్న ప్రజల మానప్రాణాలను రక్షించేందుకు ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ,కార్మిక సంఘాల అగ్ర నాయకులైన రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి, మక్దుం మొహియుద్దీన్ లు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని ఆ పిలుపునందుకున్న చొక్కారావు లాంటి ఎంతోమంది నాయకులు సాయిధ పోరాటంలో పాల్గొని ప్రజలకు మహిళలకు అండగా ఉన్నారని,వారి పోరాటం మూలంగానే 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ స్టేట్ భారతదేశంలో విలీనమై ఈ ప్రాంతానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.కమ్యూనిస్టు పార్టీ ఆనాడు సాయిధ పోరాటం నిర్వహిస్తే నేడు సాయుధ పోరాటంతో ఏమాత్రం సంబంధంలేని పార్టీలు వ్యక్తులు వక్రీకరిస్తున్నారని,చెరిపివేస్తే చరిత్ర జరిగిపోదని,వాస్తవాలు ప్రజలు గమనిస్తున్నారని, చరిత్రను వక్రీకరించే వారికి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పక తప్పదని శ్రీనివాస్ హెచ్చరించారు. చొక్కారావు గతంలో నుస్తులాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికై అట్టడుగు వర్గాలకు,బలహీన పేద వర్గాల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, పేద ప్రజల కోసమే తన జీవితాన్ని త్యాగంచేసిన గొప్ప వ్యక్తి అని అలాంటి మహనీయుని విగ్రహాన్ని చామనపల్లి గ్రామంలో ఏర్పాటు చేయడానికి సిపిఐ అన్ని విధాలుగా సహాయ,సహకారాలు అందిస్తుందని శ్రీనివాస్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, గ్రామ శాఖ కార్యదర్శి మెరుగు కొమురయ్య,మాజీ సర్పంచ్ బొగొండ అయిలయ్య,నాయకులు నెల్లి రాజేశం, నాంపెల్లి రాజు,రాజమల్లు,మెరుగు రాములు,ఎగుర్ల చెన్నయ్య,ఇరుకుల బాబు, బొందాల మల్లయ్య, శంకరయ్య,పబ్బతి కిష్టారెడ్డి, దేవయ్య తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కరీంనగర్ సెప్టెంబర్ 13(మనం ప్రతినిధి):** రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామానికి చెందిన రేణికుంట అజయ్ (సింగర్ డాన్స్ మాస్టర్) తండ్రి రేణికుంట పోచయ్య గత కొన్ని రోజుల క్రితం మరణించగ శనివారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగిందిఇక్కడ వారితో పాటు వారి కుటుంబ సభ్యులు రేణికుంట హరీష్ దుర్గయ్య నాయకులు పుడూరి మల్లేశం ఎడవల్లి పాపిరెడ్డి వేల్పుల హరికృష్ణ దాసరి అరుణ్ కుమార్ పురాణం రమేష్ దాసరి శంకరయ్య దాసరి రమేష్ రేణికుంట శ్రావణ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కరపత్రం విడుదల



**ధర్మపురి, సెప్టెంబర్ 13 మనం న్యూస్** నవదుర్గ సేవా సమితి దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రోజున ధర్మపురి శాసనసభ్యులు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా కరపత్రాన్ని విడుదల చేశారు ఈ కార్యక్రమంలో మ్యాన పవన్ అనిల్ డీజే మహేష్ మల్లేష్ ఎమ్మెస్ శరత్ తదితరులు పాల్గొన్నారు

# బొగ్గు గనుల వేలంపాటను అడ్డుకున్న కార్మిక సంఘాలు క్షమాపణ చెప్పాలి

- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్



**రామగిరి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):**సింగరేణి భవిష్యత్తును సంకటంలోకి నెట్టిన కార్మిక సంఘాలు వెంటనే కార్మికులకు క్షమాపణ చెప్పాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం ఎబికెఎంఎస్-బిఎంఎస్ డిమాండ్ చేసింది. డిప్యూటీ జనరల్ సెక్రటరీ పిన్నమనేని వేణుగోపాల్ రావు, కేంద్ర ప్రధాన కార్యదర్శి మాదాసి రవీందర్, ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్, బ్రాంచ్ కార్యదర్శి రౌత్ రమేష్ పేరుతో విడుదల చేసిన ప్రకటనలో సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వేలంపాటలో పాల్గొనడం శుభపరిణామం బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలోనే 2021లో కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి మెమొరాండం సమర్పించామని, సింగరేణి యాజమాన్యం వేలంపాటలో పాల్గొంటే గనులు సింగరేణికే ఇస్తాం అని మంత్రి హామీ ఇచ్చారని గుర్తు చేసింది. అయితే టీబీజీకేఎస్, ఎఐటీయూసీ, ఐఎన్టీయూసీ, సిఐటియు, హెచ్ఎంఎస్ వంటి సంఘాలు రాజకీయ పార్టీల పావులుగా వారి ఆందోళనలు చేపట్టి, సింగరేణికి సుమారు 60 వేల కోట్ల నష్టం కలిగించాయని విమర్శించింది. రాజకీయాల కోసం కాక, కార్మికుల కోసం కృషి చేయాలి ప్రైవేటీకరణ పేరుతో కుట్రలు చేసి పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పోరాటం చేసిన సంఘాలు ఇప్పటికైనా కార్మికులకు క్షమాపణ చెప్పాలని బిఎంఎస్ స్పష్టం చేసింది. సింగరేణి సంస్థ బలోపేతం అవ్వడం కార్మికుల శ్రేయస్సుకు దోహదం చేస్తుంది. ఇకపై రాజకీయాల కోసం కాకుండా, సంస్థ అభివృద్ధి కోసం కృషి చేయాలి అని సంఘం డిమాండ్ చేసింది.

# సెప్టెంబర్ 15న నిరసన



**- రిటైర్డ్ సింగరేణి కార్మికుల డిమాండ్లు**

**రామగిరి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రీ.నెం. 94-2025) ఆధ్వర్యంలో రిటైర్డ్ కార్మికుల హక్కుల కోసం నిరసనలు ముదురుతున్నాయన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య, ఉపాధ్యక్షులు వేగోళం మల్లయ్య, సిహెచ్. జవహర్, కార్యదర్శి పట్నం సత్యానారాయణ తదితర నాయకత్వంలో జరిగిన సమావేశంలో పలు కీలక డిమాండ్లు చేశారు. ముఖ్య డిమాండ్లు కనీస పెన్షన్ను 15,000 కు పెంచాలి ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ రివైజ్ చేయాలి. మెడికల్ కార్డు పరిమితిని 25 లక్షలు చేయాలి. రిటైర్డ్ కార్మికులకు వైట్ రేషన్ కార్డులు మంజూరు చేయాలి. ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పించాలి. కలకత్తా మహా ధర్నాకు మద్దతుగా ఆల్ ఇండియా కోల్ మైన్స్ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15న కలకత్తాలో జరగబోయే మహా ధర్నాకు సంఘం మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సింగరేణి పరిధిలోని అన్ని కాలనీలు, పట్టణాల్లో ఒకేసారి నిరసనలు చేపట్టాలని నిర్ణయించింది. అందరు రిటైర్డ్ కార్మికులు ఈ నిరసనలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్న జాదవ్



**రామగిరి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** మానవ మనుగడ కోసం ప్రకృతిని పరిరక్షించడం అత్యంత ముఖ్యమని సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (బొగ్గు రవాణా), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకన్న జాదవ్ అన్నారు. ఆర్జీ-1 ఏరియాలోని ఎక్స్ప్లొరేషన్ డిపార్ట్మెంట్ సమీపంలోని దుర్గామాత గుడి ప్రాంగణంలో మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు కనీసం 100 మొక్కలు నాటితే, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, వాతావరణ సమతుల్యతతో పాటు అనేక జీవజాతులకు ఆవాసం లభిస్తుంది. బొగ్గు త్రవ్వకాల వల్ల ప్రకృతికి కలిగే విఘాతాన్ని పూడ్చేది మన చేతుల మీదే ఉంది అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఫారెస్ట్రీ డిపార్ట్మెంట్ డీజీఎం బానోత్ కర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. గార్డెన్లో కొబ్బరి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, సింగరేణి పరిసర ప్రాంతాలను హరితవనాలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 ఏరియా జీఎం లలిత్ కుమార్, సిఎండీ కార్యాలయం నుండి ఏజీఎమ్ (క్వాలిటీ), డిజీఎమ్ (క్వాలిటీ) హరి సింగ్, కెమిస్ట్ మరియు ఫారెస్ట్రీ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ మృగాలకు శిక్ష పడాల్సిందే..!

- 2012 నాటి ఘటనను, చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్న బండి సంజయ్
- బండి పోరాట ఫలితంగానే నిందితులకు బిగుసుకున్న ఉచ్చు
- అత్యాచార బాధితురాలి కుటుంబానికి బండి భరోసా



**కరీంనగర్ సెప్టెంబర్ 13(మనం ప్రతినిధి):** ఢిల్లీలో నిర్భయ సంఘటన జరిగిన సమయంలోనే 2012 డిసెంబర్ 17న అప్పటి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం నకిరే కొమ్ములలో ఓ యువతిని దారుణంగా గ్యాంగ్ రేప్ చేసిన నిందితులకు శిక్ష పడాలని నాటి బీజేపీ నాయకుడు, నేటి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అలుపెరగని పోరాటమే చేశారు. బాధితురాలికి అండగా నిలబడి వరుసగా చేసిన పోరాటలతో నిందితులని అరెస్ట్ చేయించడమే కాకుండా వారిపై కేసు నమోదు చేయించారు. అప్పట్లో ఈకేసును తేలిగ్గా తీసుకున్న పోలీసులు బండి సంజయ్ చేసిన పోరాటం వల్లనే శనివారం నిందితులకు శిక్ష పడింది. కోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఈ కేసుకు సంబంధించి నాటి ఘటనను, బాధితురాలి పక్షాన చేసిన పోరాటాలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ నాడు కోహెడ మండల యువతిని దారుణంగా గ్యాంగ్ రేప్ చేశారని తెలిసిన వెంటనే నా మనసు చలించిపోయింది. ఆరోజు కోహెడ వెళ్లిన నేను చేసిన పోరాటాలు ఇప్పుడు గుర్తుకొస్తున్నాయి. ఆనాడు గ్యాంగ్ రేప్ చేసిన రాక్షసులకు శిక్ష పడేదాకా కదిలేది లేదని విద్యార్థులు, యువకులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేసిన విషయాలన్నీ నా కళ్ల ముందు మెదులుతున్నాయి. ఆనాడు ఈ ఘటనను దారి మళ్లించేందుకు అప్పటి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేసింది.. అయినా నేను, నాతోపాటు యువత వెనుకడుగు వేయకుండా పోరాడిన. మా పోరాటాల ఫలితంగానే నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసింది. తగిన ఆధారాలను సేకరించిన ఫలితంగా నేడు నిందితులకు శిక్ష పడింది. నేరస్తులు ఎప్పుడు చట్టం కళ్ళనుంచి తప్పించుకోలేరు. ఆలస్యమైనా.. ఆ యువతికి జరిగిన అన్యాయానికి నిందితులకు తగిన శిక్ష పడిందన్నారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు, మనం దినపత్రిక రిపోర్టర్ దాసం కిషన్ జన్మదిన వేడుక

**మెట్ పల్లి సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా.గౌరవ సలహాదారు సీనియర్ జర్నలిస్ట్ దాసం కిషన్ పుట్టినరోజు వేడుక. శనివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో అధ్యక్ష కార్యదర్శులు. బూరం సంజీవ్, మహమ్మద్ అజీం ల ఆధ్వర్యంలో. విలేకరుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, కోశాధికారి మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుండ్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్, యానం రాకేష్, రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఎండి అఫ్రోజ్, బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్, బొల్లం రాజు, ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్, ఓంకార్ శ్రీనివాస్, రాజశేఖర్, అమ్ముల ప్రవీణ్, శశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.





